క్లుప్తంగా

ముక్కంటి ఆలయానికి వంద ఫ్యాన్లు



ఫ్యాన్లు అందజేస్తున్న దాత ఉష

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయానికి తిరుపతికి చెందిన రాయలసీమ ఏజెన్సీస్ అధినేత ఉష వంద ఫ్యాన్లను వితరణగా అందజేశారు. వీటిని పాలకమండలి చైర్మన్, ఆలయ అధికారుల సమక్షంలో ఆలయానికి అందజేశారు. వీరికి స్వామి అమ్మవార్ల దర్శన ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ ఈవో ఏకాంబరం, ఏఈఓ మురళి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రత్నం వార్షికోత్సవం



గ్రాడ్యుయేషన్ వేడుకల్లో చిన్నారులు

శ్రీకాళహస్తి: పట్టణంలోని డాక్టర్ కిషోర్స్ రత్నం పాఠశాల 11వ వార్షికోత్సవాన్ని శివం ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ కృష్ణకిషోర్, వాసంతి కిషోర్ జ్యోతి ప్రజల్వన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కృష్ణకిషోర్ మాట్లాడుతూ 11ఏళ్లుగా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కిరణ్‌కుమార్, మేనేజరు దైవజ్ఞ ఆచారి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోండి



సమావేశంలో మాట్లాడుతున్న భవ్యకిషోర్

ఏర్పేడు: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని రేణిగుంట డీఎస్పీ భవ్యకిషోర్ అన్నారు. మండలంలోని కందాడులో సోమవారం ఓటు హక్కుపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. డీఎస్పీ మాట్లాడుతూ ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛగా ఓటును వేయాలని సూచించారు. పోలింగ్ రోజున పోలింగ్ స్టేషన్‌ల వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏర్పేడు సీఐ శ్రీరామశ్రీనివాసులు, ఎస్ఐ జిలానీ, గ్రామస్తులు పాల్గొన్నారు.

మృత్యుంజయ స్వామికి శాస్త్రోక్తంగా పూజలు



విశేషాలంకారంలో మృత్యుంజయస్వామి

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన మృత్యుంజయస్వామికి సోమవారం శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. ముందుగా స్వామివారికి పాలు, పంచామృతం, చందనం, విభూతి, పచ్చకర్పూరంతో అభిషేకం నిర్వహించారు. అనంతరం పలురకాల పుష్పాలు, గజమాల, వెండి నాగాభరణంతో మృత్యుంజయస్వామిని శోభాయమానంగా అలంకరించారు. ధూప, దీప నైవేద్యాలు, మహా మంగళహారతులు సమర్పించారు. భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

రావణేశ్వర వాహనంపై కరకంఠేశ్వరుడు



నగరి: పట్టణ పరిధిలోని కామాక్షీ సమేత కరకంఠేశ్వర ఆలయంలో నిర్వహిస్తున్న పంగుణోత్తర కల్యాణోత్సవ బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం కామాక్షి సమేత కరకంఠేశ్వర స్వామిని రావణేశ్వర వాహనంపై ఊరేగించారు. ఈ సందర్భంగా ఆలయంలో అభిషేక, అర్చనలు నిర్వహించారు. ప్రత్యేక అలంకరణలో ఊరేగింపుగా వచ్చిన స్వామివారికి భక్తులు కొబ్బరికాయలు కొట్టి, కర్పూర హారతులు ఇచ్చి దర్శించుకున్నారు. ఆలయ ధర్మకర్త సుబ్రమణ్యం ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సేవలకు శ్రీకృష్ణదేవరాయ బలిజ సేవా సంఘం వారు ఉభయదారులుగా వ్యవహరించారు. అనంతరం ధ్వజ అవరోహణ కార్యక్రమం నిర్వహించగా బ్రహ్మోత్సవాలు ముగింపునకు చేరుకున్నాయి.

అందుబాటులో ఉంటాం ▶ ఆశీర్వదించండి

- ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు నూకతోటి రాజేష్, మద్దెల గురుమూర్తి
- కేవీబీపురం మండలంలో జోరుగా ఎన్నికల ప్రచారం
- పలు గ్రామ పంచాయతీల్లో నీరాజనం'



కండ్లూరులో ప్రజలతో మాట్లాడుతున్న నూకతోటి రాజేష్, ఎంపీ గురుమూర్తి

వరదయ్యపాళెం (కేవీబీపురం): సత్యవేడు నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా సమస్యల పరిష్కారంలో ముందుంటూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటామని సత్యవేడు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్ అన్నారు. నియోజకవర్గంలోని కేవీబీపురం మండలంలో అంజూరుపాళెం, సూరమాల, గుంటిపేడు, కల్లూరు, కాళంగి, ఆదరం గ్రామ పంచాయతీల్లో సోమవారం తిరుపతి ఎంపీ మద్దెల గురుమూర్తితో కలసి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామ పంచాయతీలోని గ్రామాల్లో ప్రజలు వారికి ఘన స్వాగతం పలికారు. జగనన్న ప్రభుత్వం చేసిన మేలును వారు ప్రజలకు వివరించారు. రానున్న రోజుల్లో నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశీస్సులతో, ఉమ్మడి చిత్తూరు జిల్లా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రోత్సాహంతో కృషి చేస్తామని రాజేష్ చెప్పారు. ఎంపీ గురుమూర్తి మాట్లాడుతూ, ఎన్నడూ లేనివిధంగా తిరుపతి పార్లమెంట్ పరిధిలో పలు అభివృద్ధి పనులు చేశామని, అదే స్ఫూర్తితో మళ్లీ వైఎస్సార్‌సీపీ విజయకేతనం ఎగురవేసేందుకు మీ అందరి ఆశీస్సులు అందజేయాలని ప్రజలను కోరారు. పేద ప్రజల సంక్షేమానికి, అభివృద్ధికి పెద్దపీట వేసిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి మరోసారి అండగా ఉండేందుకు తామంతా సిద్ధమని ప్రజలు మద్దతు పలికినట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ గవర్ల కృష్ణయ్య, ఎంపీపీ మునిలక్ష్మి నందకుమార్, వైస్ ఎంపీపీలు సరస్వతి, శ్రీనివాసులు, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు రామ్మోహన్ వర్మ, మాజీ జెడ్పీటీసీ డేవిడ్, ఎస్సీ సెల్ కన్వీనర్ అరుణ్ కుమార్, సీనియర్ నాయకులు లాల్‌బాబు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్నను మళ్లీ సీఎం చేసుకుందాం



ప్రచారం చేస్తున్న బియ్యపు శ్రీవాణిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు

శ్రీకాళహస్తి: ముఖ్యమంత్రిగా మళ్లీ జగనన్నను గెలిపించుకునేందుకు ప్రజలు సిద్ధం కావాలని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే సతీమణి బియ్యపు శ్రీవాణిరెడ్డి అన్నారు. సంక్షేమం, అభివృద్ధితో పేదలకు మరింత మెరుగైన సేవలు అందించడం జగనన్నతోనే సాధ్యమని పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం ఆమె తొట్టంబేడు మండలం తంగేళ్లపాళెం పంచాయతీ పరిధిలో పర్యటించారు. ఆమె మాట్లాడుతూ కష్టకాలంలో ప్రజలకు అండగా నిలబడిన వ్యక్తి మన ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి మాత్రమేనని తెలిపారు. వైఎస్సార్‌సీపీ పాలనలో ప్రతి ఇంటికీ ఏదో ఓ పథకం ద్వారా లబ్ధి చేకూరినట్లు పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలంతా వైఎస్సార్ సీపీకి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఇంటింటికీ తిరిగి ఆమె ప్రచారం చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ సీనియర్ నాయకులు ఉన్నం వాసుదేవనాయుడు, ఎంపీపీ నిర్మలమ్మ, వైస్ ఎంపీపీ గెరటారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మణినాయుడు, నాయకులు కోవి చంద్రయ్యనాయుడు, జగదీశ్వర్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, వెంకటరమణారెడ్డి, భక్తవత్సలం, శివారెడ్డి, మాతయ్య, చంద్ర, శ్రీనివాసులు, సురేష్, సునీత, భూలక్ష్మి, గంగాధర్, వేమాలయ్య, శంకరయ్య, రమణయ్య, శేఖర్, సుబ్రమణ్యం, వెంకటయ్య, కాళయ్య, బాలు, మణి, వెంకయ్య, బత్తెయ్య, సుబ్బరామయ్య, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైభవంగా పంగుణోత్తర ఉత్సవం



అంతరాలయ ఉత్సవంలో అమ్మవారితో కల్యాణ వెంకన్న

నారాయణవనం: స్థానిక టీటీడీ అనుబంధ పద్మావతీ సమేత కల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో పంగుణోత్తర ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఉదయం సుప్రభాత సేవతో ఆలయన్ని తెరచిన అర్చకులు నిత్య పూజా కైంకర్యాలను పూర్తి చేశారు. ఉభయ నాంచారుల సమేత కల్యాణ వెంకన్నకు, పద్మావతీ అమ్మవారికి సర్కారు అభిషేకాన్ని నిర్వహించి, ధూప దీప నైవేద్యాలను సమర్పించారు. సాయంత్రం తిరుచ్చివాహనంపై ఉభయ దేవేరులతో కల్యాణ వెంకన్న మాడవీధి ఊరేగి ఆలయంలో ఉయ్యాల మండపానికి వేంచేశారు. అర్చకులు శాస్త్రోక్తంగా మూడు మార్లు మాల మార్పిడి క్రతువును పూర్తి చేశారు. అనంతరం ఉత్సవర్లకు ఆస్థానం నిర్వహించారు.

అమ్మవారి సన్నిధిలో ఏకాంతసేవ

రాత్రి అమ్మవారి సన్నిధిలో భోగశ్రీనివాసునికి ఏకాంత సేవ నిర్వహించారు. అమ్మవారి గర్భాలయాన్ని సుందర సుగంధ పుష్పమాలికలతో అలంకరించారు. క్షీరసాగరాన్ని అమృతం కోసం దేవదానవులు మథించినపుడు తమిళ పంగుణి నెల ఉత్తరా నక్షత్రం రోజున ఉద్భవించిన మహాలక్ష్మిని విష్ణువు వివాహమాడినట్లు పురాణాల ప్రశస్తి. ఏటా తమిళ ఉత్తరానక్షత్రం రోజున పద్మావతీ అమ్మవారికి వెంకన్నతో మాలమార్పిడి చేసి, రాత్రి అమ్మవారి సన్నిధిలో భోగశ్రీనివాసునికి ఏకాంత సేవను, మరు రోజు ఉదయం అక్కడే స్వామికి సుప్రభాతసేవను నిర్వహించారు. ఈ ఉత్సవం ఒక్క నారాయణవనంలో మాత్రమే నిర్వహిస్తారు. ఉత్సవాల్లో చివరి రోజైన సోమవారం రాత్రి 10.30 గంటలకు భోగశ్రీనివాసుడు వెంకన్న ఆలయం నుంచి అమ్మవారి గర్భాలయానికి వేంచేపు చేశారు. అర్చకులు వైఖానస సాంప్రదాయ రీతిన ప్రత్యేక పూజ చేశారు. అమ్మవారితో భోగ శ్రీనివాసుడిని పట్టుపాన్పుపై పవళింపజేసి ఏకాంత సేవ నిర్వహించారు. దాదాపు రెండు వేల కుపైగా మహిళలు, భక్తులు ఏకాంతసేవలో ఉత్సవమూర్తులను దర్శించుకుని తీర్థ ప్రసాదాలను, తాంబూలాలను అందుకున్నారు. టీటీడీ ఏఈఓ పార్థసారథి, సూపరింటెండెంట్ ధర్మయ్య, ఆలయ అధికారి నాగరాజు, ఆర్జితం అధికారి భరత్, భద్రతా జమేదార్ రమణ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

వైఎస్సార్‌సీపీ పాలనలో ప్రతి ఇంటా సంతోషం



ఏర్పేడులో ప్రచారం చేస్తున్న బియ్యపు పవిత్రారెడ్డి

ఏర్పేడు: వైఎస్సార్ సీపీ ఐదేళ్ల పాలనలో ప్రతి కుటుంబం సంతోషంగా ఉందని, సంక్షేమ పాలన కొనసాగాలంటే మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకోవాలని వైఎస్సార్ సీపీ రేణిగుంట మండల ఇన్‌చార్జ్ బియ్యపు పవిత్రారెడ్డి అన్నారు. ఏర్పేడు పంచాయతీ పరిధిలో ఆమె సోమవారం ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఆమె మాట్లాడుతూ ఐదేళ్ల పాటు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జనరంజక పాలన సాగించారన్నారు. అన్ని వర్గాలకు సమన్యాయం జరిగిందన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీతో పాటు అన్ని పార్టీలు కుట్రలు పన్నినా జగనన్నను తాకలేరని ధీమా వ్యక్తం చేశారు. వైఎస్సార్ సీపీ ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరిస్తోందన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో మరోసారి వైఎస్సార్ సీపీ జెండాను ఎగురవేయాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జ్ గున్నేరి కిషోర్‌రెడ్డి, వైస్ ఎంపీపీలు శ్రీనివాసులు, జనార్దన్‌రెడ్డి, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు నల్లపాలెం శివయ్య, కో–ఆప్షన్ సభ్యుడు బత్తిశెట్టి, ఎంపీటీసీ గౌరీ, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు రమణయ్య యాదవ్, సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు జనార్దన్ యాదవ్, మాజీ అధ్యక్షుడు నాగార్జున రెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు చెంచుబాబు, సాంబయ్య, రమణయ్య, వెంకటస్వామి, లోకనాథరెడ్డి, సురేఖ, గుణశేఖర్ నాయుడు, రాజశేఖర్ రెడ్డి, శేఖర్‌రెడ్డి, రమేష్, రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.



ఏర్పేడులో ఎన్నికల ప్రచారం చేస్తున్న బియ్యపు పవిత్రారెడ్డి

దేవుడా... బాబును నమ్మొద్దు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

రేణిగుంట: ''లక్ష్మీనరసింహ స్వామీ.. టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు గత ఎన్నికల్లో అబద్ధపు హామీలిచ్చి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చారు... ఈ సారి దేవుడిని మోసం చేసి అధికారంలోకి రావాలని భావిస్తున్నారని, ఆయన్ను నమొద్దు.''అని భగవంతుడిని వేడుకున్నట్లు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఆయన సోమవారం శ్రీకాళహస్తిలో మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబుపై సెటైర్లు వేశారు. చంద్రబాబునాయుడు పెంచలకోన లక్ష్మీ నరసింహస్వామి ఆలయాన్ని దర్శించుకున్నట్లు తెలుసుకున్న తాను సోమవారం ఉదయం ఆలయానికి వెళ్లి స్వామిని దర్శించుకున్నానని చెప్పారు. చంద్రబాబు అబద్ధపు మాటలు నమ్మొద్దని ప్రార్థించినట్లు వివరించారు.

నిర్భయంగా ఓటేయండి



పోలీసు అధికారులతో కలిసి మాట్లాడుతున్న డీఎస్పీ శ్రీనివాసరావు

నారాయణవనం: సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి పౌరుడు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని పుత్తూరు డీఎస్పీ శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. సోమవారం కేంద్ర సాయుధ బలగాలు, స్థానిక పోలీసులతో కలిసి పుత్తూరు రూరల్ సీఐ భాస్కర్‌నాయక్ నేతృత్వంలో మండలంలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిధిలో కవాతు నిర్వహించారు. అనంతరం పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. డీఎస్పీ మాట్లాడుతూ, ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చేయడమే ఫ్లాగ్ మార్చ్ లక్ష్యమన్నారు. కేంద్ర సాయుధ బలగాలతో నారాయణవనం పోలీస్ స్టేషన్ పరిధిలో తిరువట్టం ఎస్టీ కాలనీ, ఏరికంబట్టు, కసింమిట్ట, ఇప్పతంగళ్ గ్రామాలని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిధిలో కవాతును నిర్వహించినట్లు చెప్పారు. రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును ప్రజలు స్వేచ్ఛగా వినియోగించుకునేలా చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ లక్ష్మీనారాయణ, ఏఎస్ఐ జయరాం నాయక్, పోలీస్ స్టేషన్ సిబ్బంది, సాయుధ కేంద్ర బలగాలు పాల్గొన్నాయి.

బంగారు తిరుచ్చిపై పద్మావతిదేవి కటాక్షం



బంగారు తిరుచ్చిపై భక్తులకు దర్శనమిస్తున్న పద్మావతి అమ్మవారు

చంద్రగిరి(తిరుచానూరు): తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారు సోమవారం ఉత్తరం ఫాల్గుణి నక్షత్రం సందర్భంగా సాయంత్రం బంగారు తిరుచ్చిపై మాడవీధుల్లో ఊరేగుతూ భక్తులకు కనువిందు చేశారు. ఇందులో భాగంగా ఉదయం అమ్మవారిని సుప్రభాతంతో మేల్కొలిపి నిత్య కైంకర్యాలు నిర్వహించారు. మధ్యాహ్నం శ్రీ కృష్ణస్వామివారి ముఖ మండపంలో అమ్మవారి ఉత్సవర్లకు అభిషేకం చేశారు. సాయంత్రం అమ్మవారిని సర్వాంగ సుందరంగా అలంకరించి తిరుచ్చిపై కొలువుదీర్చారు. అనంతరం విశేషాలంకరణలో విరాజిల్లుతున్న అమ్మవారు ఆశీనులై నాలుగు మాడవీధుల్లో విహరిస్తూ భక్తులకు అభయమిచ్చారు. కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ మధుసూదన్, ఆగమ సలహాదారులు శ్రీనివాసాచార్యులు, అర్చకులు బాబుస్వామి, ఏవీఎస్ఓ సతీష్ కుమార్, వీఐ ప్రతాప్, ఇన్‌స్పెక్టర్లు ప్రసాద్, గణేష్, అశోక్, సుభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

పున్నమి వెన్నెల్లో కల్యాణ వెంకన్న



చంద్రగిరి: శ్రీనివాసమంగాపురంలో వెలసిన శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామివారు సోమవారం రాత్రి గరుడవాహనంపై భక్తులను అనుగ్రహించారు. పౌర్ణమి సందర్భంగా తెల్లవారుజామున స్వామివారిని సుప్రభాత సేవలో మేల్కొలిపి నిత్య కైంకర్యాలను నిర్వహించారు. తదుపరి స్వామివారిని అభిషేక సేవను నిర్వహించి, మరకత మాణిక్యాలు, వజ్రవైఢూర్యాలతో శోభాయమానంగా అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. తదుపరి సాయంత్రం ఆలయ ఆవరణలో విద్యుత్‌కాంతుల నడుమ స్వామివారికి ఊంజల్‌సేవను కనుల పండువగా నిర్వహించారు. అనంతరం గోవిందుడు తనకు ప్రీతిపాత్రమైన గరుడునిపై ఆశీనులై నాలుగు మాడవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. కార్యక్రమంలో ఆలయ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ ఈఓ వరలక్ష్మి, ఏఈఓ గోపినాథ్, సూపరింటెండెంట్ వెంకటస్వామి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి, ఆర్జితం ఇన్‌స్పెక్టర్ ధనశేఖర్, అర్చకులు బాలాజీ రంగాచార్యులు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రంగుల కేళి.. ఆనంద హోలీ



పిచ్చాటూరులో హోలీ పండుగ వేడుకల్లో మహిళలు

సత్యవేడు: సప్త వర్ణాల శోభితమైన పండుగ.. వసంత శోభతో పరిఢవిల్లే నూతన వేడుక..రంగుల కేళి.. హోలీ. సోమవారం సత్యవేడులో సంతోషాల నడుమ హోలీ పండుగ వేడుకలు నిర్వహించారు. సుఖం, దుఃఖం, సంతోషం, విచారం అన్నీ కలిసిన రంగులే ఈ హోలీ. రాగద్వేషాలకు అతీతంగా అందరినీ ఒక్క చోటుకు చేర్చింది. వయోభేదం లేకుండా అందరూ రంగులు చల్లుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రతి ఒక్కరిజీవితం ఆనందమయం కావాలని ఆకాంక్షించారు. హోలీ పూజలు చేశారు.

పిచ్చాటూరులో..

పిచ్చాటూరు: మండలంలో హోలీ పండుగ సంబరాలను సోమవారం యువత ఘనంగా జరుపుకుంది. యువతీ యువకులు ఒకరికొకరు రంగు నీళ్లు చల్లుకుంటూ సందడి చేశారు. సాయంత్రం వరకు ఉల్లాసంగా గడిపారు. ప్రధానంగా మార్వాడీలు ఈ పండుగను కోలాహలంగా నిర్వహించారు.



సంబరాల్లో చిన్నారులు, మహిళలు

లాభాల నిమ్మ సాగు

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలో రైతులు నిమ్మ పంటను సాగుచేసి అధిక లాభాలను ఆర్జిస్తున్నారు. బుచ్చినాయుడుకండ్రిగ గ్రామానికి చెందిన 15 మంది రైతులు 30 ఎకరాల్లో నిమ్మపంటను సాగుచేస్తున్నారు. నిమ్మనారుని తిరుపతి ఆచార్య రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి ఒక్కో మొక్కను రూ.25కు తీసుకొచ్చి నాటుతున్నారు. ఆరుతడి పంట కావడంతో మెట్ట భూముల్లోనే నిమ్మసాగును చేస్తారు. నిమ్మనారుని ఎకరాకు 130 మొక్కలను నాటి, ఐదేళ్ల పాటు కాపాడుకుంటారు. ఆ తర్వాత నిమ్మచెట్లు కాపుకొస్తాయి. అప్పటి నుంచి పదేళ్ల పాటు దిగుబడి వస్తుంది. నిమ్మనారు నాటినప్పటి నుంచి ఎకరాకు ఏడదికి రూ. 15 వేలు చొప్పున ఐదేళ్లకు రూ. 75 వేలు ఖర్చువుతుంది. చెట్లు కాపుకి వచ్చిన తర్వాత ఎకరాకు సంవత్సరానికి రూ. 20 వేలు ఖర్చువుతుంది. ఒక్కో చెట్టు సుమారు వెయ్యి నిమ్మకాయలపైగా కాస్తాయి. ఈ దిగుబడి 6 నెలలపాటు ఉంటుంది. వాణిజ్య పంట కావటంతో నిమ్మకాయలకు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉంది. రైతులు నిమ్మకాయలను చెన్నై, నెల్లూరు, గూడూరు మార్కెట్‌లకు తీసుకెళ్లి అమ్ముతారు. నిమ్మకాయలకు మంచి ధర వస్తే ఎకరాకు అన్ని ఖర్చులు పోను రూ.లక్ష నుండి రూ.లక్షన్నర వరకు మిగులుతుందని రైతులు తెలిపారు. తమిళనాడులో మదురై పట్టణంలో నిమ్మకాయలను ఔషధాల్లో వాడుతారని రైతులు చెబుతున్నారు. ఆరుతడి పంట కావడంతో విద్యుత్ వినియోగం తగ్గుతుంది. కూలీలతోను ఇబ్బంది ఉండదని రైతులు అంటున్నారు. నిమ్మసాగు వలన అధిక లాభాలు వస్తుండటంతో రైతులు నిమ్మసాగుపై మక్కువ చూపుతున్నారు. నిమ్మ చెట్లకు ఎక్కువ వచ్చే చీడపీడలు ఆకు ముడత, కాయకు గంజి మరక, కాయ బొప్పర, పేనుబంక, పండుఆకు, ఎండుకొమ్మ, నల్లబూడిద, బూడిద తెగుళ్లు సోకుతాయి. స్టాప్, ఓబ్రాన్, ఓమైట్, నంబర్ వన్ కంపెనీలకు చెందిన మందులను నీటిలో కలిపి పిచికారీ చేయాలి.



బుచ్చినాయుడుకండ్రిగలో సాగువుతున్న నిమ్మతోట



కొమ్మ నిండా కాసిన కాయలు

నేడు నూకతోటి రాజేష్ ప్రచారం

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలోని నీర్పాకోట, గాజులపెళ్లూరు, కుక్కంబాకం గ్రామ సచివాలయ పరిధిలోని గ్రామాలలో మంగళవారం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలని ఆయన కోరారు.

ఘనంగా అష్టోత్తర శతకలశాభిషేకం

తిరుపతి కల్చరల్: శ్రీకోదండరామస్వామివారి ఆలయంలో పౌర్ణమి సందర్భంగా సోమవారం అష్టోత్తర శత కలశాభిషేకం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఆలయంలోని కల్యాణ మండపంలో ఉదయం 9 నుంచి 10.30 గంటల వరకు స్వామి, అమ్మవారి ఉత్సవమూర్తులకు 108 కలశాలతో అభిషేకం చేశారు. సాయంత్రం 5.30 గంటలకు శ్రీ సీతాలక్ష్మణ సమేత శ్రీకోదండరామ స్వామివారి ఉత్సవమూర్తులను ఆలయ నాలుగు మాడవీధుల్లో ఊరేగించారు. అక్కడి నుంచి శ్రీరామచంద్ర పుష్కరిణికి తీసుకెళ్లి అక్కడ ఊంజల్‌సేవ వేడుకగా నిర్వహించారు. తర్వాత పుష్కరిణి హారతి సమర్పించారు. కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈఓ నాగరత్న, సూపరింటెండెంట్ సోమశేఖర్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ చలపతి, సురేష్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.